# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 12 ఫిబ్రవరి2025

Digital Edition


## రాష్ట్రంలో పెరిగిన బీర్ల ధరలు...

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణవ్యాప్తంగా బీర్ల రేటులను 15 శాతం పెంచుతూ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ పెంచిన ధరలు ఇవాళ నుండి అమలులోకి వస్తాయని ప్రకటించింది.బీర్ల ధరల పెరుగుదలతో సర్కార్‌కి రూ.700 కోట్లకు పైగా అదనపు రాబడి సమకూరుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. బీర్ల ధరలు పెరగడంతో తెలంగాణలో వివిధ బీర్ల ధరలు ఇలా ఉండనున్నాయి. లైట్ బీరు ఇప్పటి వరకు రూ.150 ఉండగా రూ.172కు పెరిగింది. కింగ్ ఫిషర్ ప్రీమియం రూ.160 నుండి రూ.184కు, బడ్వైజర్ లైట్ రూ.210 నుండి రూ.241.5కి, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్ రూ.220 నుండి రూ.253కు, బడ్వైజర్ మ్యాగ్నం రూ.220 నుండి రూ.253, టుబోర్గ్ స్ట్రాంగ్ రూ.240 నుండి రూ.276కు పెరిగాయి.



## చిరంజీవి సంచలన ప్రకటన

ప్రజా గొంతుక డెస్క్ మెగాస్టార్ చిరంజీవి తన పొలిటికల్ రీఎంట్రీపై సంచలన ప్రకటన చేశారు. ఈ జన్మంతా రాజకీయాలకు దూరంగా ఉంటానని ఆయన ప్రకటించారు.సినిమాలకు అతి దగ్గరగా ఉంటూ కళామతల్లి సేవలోనే మరిన్ని మంచి సినిమాలు చేస్తానని చెప్పారు. అలా.. తన పొలిటికల్ రీఎంట్రీపై వస్తున్న రూమర్స్ కు ఆయన చెక్ చెప్పారు.



## వాట్సప్ పాలన..

ప్రజా గొంతుక డెస్క్ వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది.ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి.ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్లు జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్లు విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వరు స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ కోరారు.



## తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయం...



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణఉప ఎన్నికలు రావడం ఖాయమని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని కేసీఆర్ చెప్పుకొచ్చారు.మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం రోజున మాజీ మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కలిశారు. రాజయ్యతో పాటు వచ్చిన ధర్మసాగర్ మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మరికొంతమంది నాయకులు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో కూడా ఉప ఎన్నిక వస్తుందని.. కడియం శ్రీహరి ఓడిపోయి రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తారని జోస్యం చెప్పారు.

## పొలిటికల్ మైలేజ్ కోసం పీకే తో విజయ్..




ప్రజా గొంతుక డెస్క్ సూపర్ స్టార్ దళపతి విజయ్ పాలిటిక్స్ లో చురుగ్గా పాల్గొనాలని అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తమిళగ వెట్రిగ కజగం పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన విజయ్, త్వరలోనే తమిళ రాజకీయాల్లో బిగ్ ఫైట్ ఇస్తానని స్పష్టం చేశారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయన పార్టీ కార్యాచరణను వేగవంతం చేస్తోంది. అయితే, రాజకీయ ఎంట్రీని మరింత సమర్థంగా మార్చుకునేందుకు విజయ్ పొలిటికల్ స్ట్రాటెజిస్ట్ ప్రశాంత్ కిషోర్ సహాయాన్ని తీసుకోనున్నట్టు సమాచారం.తాజా సమాచారం ప్రకారం, విజయ్ ఇప్పటికే ప్రశాంత్ కిషోర్‌తో చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. పీకే కూడా విజయ్ ప్రతిపాదనలకు ఓకే చెప్పినట్టు తెలుస్తున్నా, ఇంకా అధికారిక ఒప్పందం జరగలేదని సమాచారం. ఒకవేళ ఈ ఒప్పందం కుదిరితే, విజయ్ తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత దృఢంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది.

## ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటండి

ప్రజా గొంతుక డెస్క్ ఈనెల 17న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజుసందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు.కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'వృక్షార్చన' పేరుతో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 'హరితహారం' ద్వారా తెలంగాణ భూతల్లికి ఆకుపచ్చని చీర చుట్టిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవటమే కేసీఆర్‌కు మనం ఇచ్చే పుట్టినరోజు కానుక అని అన్నారు.



## ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం

ప్రజా గొంతుక డెస్క్ వేసవి పూర్తిగా ప్రారంభానికి చాలా ముందే, హైదరాబాద్ మరియు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు రాబోయే మూడు నుండి ఐదు రోజులు గరిష్ట వేసవి రుచిని అనుభవించనున్నాయి.హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు మరియు ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉంది, తీవ్రమైన వేడి కారణంగా రాబోయే రోజులు చాలా సవాలుగా మారుతాయి.రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి-హైదరాబాద్) సోమవారం తెలంగాణ అంతటా గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉంటాయని తెలిపింది. సోమవారం, హైదరాబాద్ మరియు చుట్టుపక్కల గరిష్ట ఉష్ణోగ్రతలు 34 మరియు 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉన్నాయి.హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వాతావరణ అంచనాదారు టి బాలాజీ సోమవారం వేడి హెచ్చరిక జారీ చేశారు, మంగళవారం నుండి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున దాని శక్తిలో వేడి పెరగడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.బాలాజీ ఎక్స్ (తెలంగాణవెదర్‌మ్యాన్) కు పోస్ట్ చేస్తూ ఇలా పోస్ట్ చేశారు: 'తూర్పు మరియు ఉత్తర తెలంగాణలో 38 డిగ్రీల సెల్సియస్ నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు తీవ్రమైన వేడి ఉంటుంది, హైదరాబాద్‌లో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు ఉంటాయి. ఈ వేడిగాలులు ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం ఐదు నుండి రోజుల వరకు ఉంటాయి, ఆ తర్వాత ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు' అని ఆయన అన్నారు.



# చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయండి

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం14 నెలల కిందట అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో హామీల అమలుకై భారత కార్మిక సంఘాల సమాఖ్య ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలో వివిధ డిపార్ట్మెంట్ల మీద ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య,ప్రసంగించారు.కొత్తగూడెంలో రైటర్ బస్తి మరియు వివిధ ఏరియాలలో జరిగిన ప్రచారంలో వారు ప్రసంగిస్తూ 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బస్సు ఫ్రీ పథకం తప్పితే మిగతా ఏ ఒక్కటీ అమలు చేయలేదని కార్మికులకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఈనెల 20న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రధానంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని స్థలాలు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని మీడియా తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇచ్చిన హామీని విస్మరించాయని వారు గుర్తు చేశారు ఈ సమస్యల పరిష్కారం కై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు ఏరియా నాయకులు కృష్ణ నరసింహ.రామకృష్ణ. ప్రభాకర్.కరుణా.నాగలక్ష్మి.సంధ్య.రాధా.పుష్ప రాజ్. తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకునే వారికి పౌర సరఫరాల శాఖ తీపికబురు తెలిపింది. ఇప్పటివరకు దరఖాస్తుల స్వీకరణ అంశంలో నెలకొన్న అయోమయానికి తెరదించింది. కొత్త దరఖాస్తులు మీ-సేవ ద్వారా స్వీకరించాలని నిర్ణయించింది. ఇందుకు సోమవారం సివిల్ సప్లయిస్ భవన్‌లో మీ సేవ అధికారులతో ఆ శాఖకు సంబంధించిన అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో మీ-సేవలో కొత్త దరఖాస్తులు స్వీకరించడానికి మీ-సేవ అధికారులు అంగీకారం తెలిపారు. దీంతో దరఖాస్తుల స్వీకరణ ఆప్షన్‌ను అధికారులు పునరుద్ధరించారు. దీని ఫలితంగా మీ-సేవ వెబ్‌సైట్‌లో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సోమవారం సాయంత్రం నుంచి మొదలైంది.గందరగోళంలో దరఖాస్తుదారులు ఫిబ్రవరి 7వ తేదీన కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు మీ-సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ అందుబాటులో ఉంచాలని పౌర సరఫరాల శాఖ మీ-సేవ అధికారులకు ఓ లేఖను రాసింది.ఆ లేఖకు అనుగుణంగా అదే రోజు రాత్రి నుంచి వెబ్‌సైట్‌లో సదరు ఆప్షన్‌ను అధికారులు ఉంచారు. దీంతో ఆ ఆప్షన్ అందరికీ కనిపించింది. దీంతో కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకునే వారు ఆనందంగా మీ-సేవ కేంద్రాలకు వెళ్లి చేసుకోవచ్చని అనుకున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన ఉదయం మీ-సేవ కేంద్రాల వద్దకు వెళ్లి పడిగాపులు కాశారు. మీ-సేవ కేంద్రాల సిబ్బంది ఆప్షన్‌ను తీసేశారని చెప్పడంతో అప్పటివరకు కేంద్రాల వద్ద బారులు తీరిన దరఖాస్తుదారులు అయోమయానికి లోనయ్యారు. కొన్నిచోట్ల విమర్శలు సైతం వచ్చాయి. దీంతో తాజా సమావేశంలో ఈ విషయమై పౌర సరఫరాల శాఖలో లోతైన చర్చే జరిగింది.

# ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 11, కొండమల్లెపల్లి.



ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయం మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వాడత్య రమేష్, మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరము,మాజీ సర్పంచ్ రమావత్ శ్రీను నాయక్, పెద్దిశెట్టి సత్యం, వడ్త్యా బాలు, సయ్యద్ హబీబ్, నాని, లాలు నాయక్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 11, కొండమల్లెపల్లి.



కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం కొండమల్లేపల్లి లో జ్ఞానేశ్వర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......జ్ఞానేశ్వర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు.జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కేసాని లింగా రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్, పెద్దిశెట్టి సత్యం,జోహార్ లాల్,వెంకటయ్య, వెంకటేష్, నాని, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 11, కొండమల్లెపల్లి.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవం, చెన్నారం గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణంలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు

# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... చెరువుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణతో సమీప కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అంతకముందు స్థానిక హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి,బొౖరాదేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహ రాజు, నాయకులు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కే.ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్,అజయ్ చౌదరి, దూసకాంటి వెంకటేష్, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో మంగళవారం నాడు రాష్ట్రీయ స్వయంసేవక్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు మహనీయుని సేవలను గుర్తు చేస్తూ భారతీయ జన సంగ్ కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మత మానవత వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అని కొనియాడారు. యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, రికల సుధాకర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, దిండు భాస్కర్, వనం ధనంజయ, కడవేరు పాండు, పబ్బు వంశీ ,లగ్గోని పాండు, శ్రీధర్, ధనంజయ, సుదర్శన్, శ్రీశైలం ,సీనియర్ నాయకులు కార్యకర్తలు మిత్రులు పాల్గొనడం జరిగింది.



# మహా కుంభమేళలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



దేశ చరిత్రలో మహోన్నత ఘట్టంగా నిలిచేలా కొనసాగుతున్న మహా కుంభమేళలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకున్నారు. ఇందులో భాగంగా మహా మునీశ్వర్లతో కలిసి ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాధువుల నుంచి అయన ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మహా కుంభమేళా ప్రపంచంలోనే అద్భుతమైన, ఆధ్యాత్మికమైన అపురూపమైన దృశ్యం అని ఆయన అన్నారు.త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి కోట్ల సంఖ్యలో భక్తులు తరలిరావడం చూస్తుంటే ఇలాంటి మహా అద్భుతమైన ఘట్టంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కోట్లాది మంది భక్తులు వస్తున్నా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను గురించి ఆయన కొనియాడారు. అనంతరం ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడిషనల్ పిఎస్ చంద్రమోహన్, మరికొందరు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగరాజన్ పై దాడి అమానవీయం.. రాముని పేరుపై దాడులు చేస్తే సహించం



మంత్రి శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్?పై జరిగిన దాడిని మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.రంగరాజన్?ను మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు మంగళవారం నాడు పరామర్శించారు. రంగరాజన్ తండ్రి ఎంవీ సౌందర్ రాజన్?ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి శ్రీధర్ బాబు,మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగరాజన్?పై దాడి అమానవీయ చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని, నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. రామరాజ్యం పేరిట అరాచకాలు సాగిస్తే సహించేది లేదని, చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుని పేరు, రామును పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని చెప్పారు. రంగరాజన్?పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని వారు తెలిపారు.

# ఘనంగా శివాలయ విగ్రహ ప్రతిష్ట.

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం , పాల్వంచ,జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు బాదర్ల.జోషి,చింతా.నాగరాజు,బానోత్ బాలాజీ,గంధం నర్సింహారావు,కుమార్, కృష్ణారెడ్డి,రమేష్,రాజశేఖర్, సూర్యనారాయణ,నరేష్,దయాకర్ రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారితో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యేమృతదేహాలను మధ్యప్రదేశ్ నుండి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారుఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుకు ప్రతినిధి 11 ఫిబ్రవరి 20 25.

ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం కు చెందిన కొంతమంది మినీ బస్సు ద్వారా మహాకుంభమేళానికి చేరుకొని మహా కుంభమేళలో పాల్గొని పాల్గొని తిరుగు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఎన్ హెచ్-30 పై మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ జిల్లా సిహొర వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టడంతో ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పోస్ట్ మర్డర్ త్వరగా పూర్తిచేయాలని కోరారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వారికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తనకు అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి శేఖర్ ను కోరారు

# జాబ్ మేళాకు స్పందన

దిల్సుఖ్నగర్ ప్రజా గొంతుక న్యూస్:జాబ్ మేళాకు స్పందన



దిల్ సుఖ్ నగర్ లోని మారుతి టెక్నాలజీస్ లో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. డాట్ నెట్ విభాగంలో నియామకాలకు ఈ మేళాను నిర్వహించారు. మెట్రో లాబ్స్, ఎక్స్ ట్రీమ్ ఇన్ఫర్మాటిక్స్ సంస్థల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మారుతి టెక్నాలజీస్ ఎండీ మారుతి, నియామక సంస్థల ప్రతినిధులు నాగేందర్, సయ్యిద్, శివ, సువర్ణ, పావని, అమూల్య, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మా పెద్ద కొడుకు

సొంత కుటుంబ సభ్యులు మమ్మలను పట్టించుకోలేదు 124 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో ఈ నెల 9 న 2వ సారి వైద్య శిబిరం నిర్వహించారు.310 మందికి కంటి సమస్యలు వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ పరీక్షలు చేయగా వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు.ఇందులో మొదటగా 58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు పంపించి కంటి ఆపరేషన్ చేయించారు. మంగళవారం ఉదయం ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వయోవృద్ధులను కలిసి మీ కంటి చూపు ఎలా వుందని, వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.తమ సొంత కుటుంబ సభ్యులు మమ్మల్ని పట్టించుకోలేదని దేవుడిలా మీరు మా ఇంటి పెద్ద కొడుకుగా ఫ్రీ గా ఆపరేషన్లు చేయించి మాకు కంటిచూపు అందించారని రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన వయో వృద్ధులు.

# మీ సేవ వెబ్ సైట్ లో రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 11 ఫిబ్రవరి 20 25

టీ.జీ రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణ అంశంలో నెలకొన్న గందరగోళానికి పౌర సరఫరాల శాఖ తెరదించింది. కొత్త దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మీ సేవా అధికారులతో సమావేశమై చర్చించిన మీదట ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో మీ దరఖాస్తుల స్వీకరణ ఆప్షన్ ను అధికారులు పునరుద్ధరించారు. ఫలితంగా మీసేవ వెబ్ సైట్ లో కొత్త రేషన్ కార్డుల స్వీకరణ ప్రక్రియ సోమవారం సాయంత్రం నుండి మొదలైంది

# పోరుకు ఆశావాహులు సిద్ధంగా ఉండండి: కెఎల్ఆర్

త్వరలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ.....త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ ఆశావాహులు తమ పేర్లను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో అందించాలని మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.విదేశీ పర్యటనలో ఉన్న కేఎల్ఆర్... త్వరలో రానున్న ఎన్నికల నోటిఫికేషన్ కు సిద్ధం ఉండాలని మండల నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇన్చార్జులుగా గ్రామాలకు వెళ్లాలి అనుకునే నాయకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు లక్ష్మారెడ్డి.బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన ఎక్కువ సీట్లు కేటాయించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని గుర్తు చేశారు.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఏది ముందొచ్చినా... సిద్ధంగా ఉండాలని బూత్ లెవల్ లో నాయకులు పని చేయాలని కేఎల్ఆర్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా సోషల్ మీడియా సహా ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని కిచ్చెన్న వారియర్స్ కు సూచించారు.

# అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి .

వలిగొండ ఫిబ్రవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండలో మంగళవారం విలేకరుల.సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. సోషల్ మీడియా ద్వారా లేనిపోని ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మని ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నామని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్. మార్కెట్ చైర్మన్ భూక్యానాయక్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య చిట్టేడి జనార్దన్ రెడ్డి లింగయ్య కాసుల వెంకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# పుణ్యస్నానాలు ఆచరిస్తే పాపాలు తొలిగిపోతాయి

పాలకూర్ల జంగయ్య గౌడ్ గురు స్వామి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మహా కుంభమేళలో పుణ్యస్నాలలో ఆచరిస్తే భక్తుల పాపాలు తొలిగిపోతాయని ప్రగాఢ విశ్వాసం అని చౌటుప్పల మండల పరిధిలోని పంతంగి గ్రామ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు పాలకూరల జంగయ్య గౌడ్ గురు స్వామి తెలిపారు. పాలకూరల జంగయ్య గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలానికి చెందిన గజ్జల శ్రీనివాస్ గుప్త గురుస్వామి బాతరాజు వెంకటేష్ పాలకూర గిరి లందగిరి భీమయ్యలు మహా కుంభమేళ లో పుణ్యస్నానాలు ఫిబ్రవరి 11వ తేదీన ఆచరించారు. మహా కుంభమేళా వెళ్లే భక్తులకు సుమారు ఒకటి నుంచి రెండు కిలోమీటర్ల మేరకు మాత్రమే రద్దీ ఉన్నట్లు ఎలాంటి అపోహలు భక్తులు నమ్మకూడదని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# ఉట్లపల్లి గ్రామంలో పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి

బీఆర్ఎస్పార్టీ నాయకుడిని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని ఉట్లపల్లి గ్రామంలోపార్టీ నాయకులు మహేష్ తండ్రి కీర్తిశేషులు లక్ష్మయ్య మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఉట్లపల్లి గ్రామం చేరుకొని లక్ష్మయ్య పార్దవ దేహానికి నివాళులర్పించి..... కుటుంబ సభ్యులను పరామర్శించారు.... ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం దేవరకొండ

ప్రతినిధి: సిరందాసు వెంకటేశ్వర్లు, దేవరకొండ, నల్గొండ జిల్లా




దేవరకొండ నియోజకవర్గంలో పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం ఈరోజు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభలో మాట్లాడిన కమర్తపు మురళి మార్చి 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనున్న 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ %డ% 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభను విజయవంతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అలాగే, పద్మశాలి సంఘం మనుగడ, ఐకమత్యం, హక్కుల సాధన కోసం స్వతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రి, తెలంగాణ పోరాట యోధుడు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిగా నిలవాలని ఆయన సూచించారు.సమాజ శ్రేయస్సు కోసం ఏకతాటిపైకి రావాలి అంటూ, ఎన్ని అవరోధాలు, ఆటుపోట్లు వచ్చినా పద్మశాలి సంఘం హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేయాలని మురళి పిలుపునిచ్చారు.సభలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ.నల్లగొండ జిల్లా అధ్యక్షులు పుట్ట బత్తుల సత్యనారాయణ,పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్,సమితి నాయకులు తిరందాసు కృష్ణయ్య, పున్న వెంకటేశ్వర్లు, యేలే యాదయ్య, కార్యకర్తలు పగిడిమర్రి రఘురాములు, రావిరాల వీరయ్య, పగిడిమర్రి నాగరాజు, గాజుల వినయ్ మహిళా ప్రతినిధులు మాకం చంద్రమౌళి, పున్న శైలజ, చెరిపల్లి జయలక్ష్మి, గుర్రం విజయలక్ష్మి తదితరులుఈ కార్యక్రమం సమాజ ఐక్యత, హక్కుల సాధన, భవిష్యత్తు కార్యాచరణ దిశగా కీలకంగా నిలిచింది.

# బిఆర్ఎస్ నాయకులకు గ్రామలలో ధర్నా చేసే హక్కు లేదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



నల్లబెల్లి మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజాసమస్యలు గాలికి వదిలేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకొని అభివృద్ధిని మరిచి రైతులనుపట్టించుకోకుండా కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే పథకాలు అందించి నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించని చరిత్ర అకాల వర్షం వల్ల వంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా భూమిలేని టిఆర్ఎస్ నాయకులకు నష్టపరిహారం అందించిన చరిత్ర మీదిమీకు పదేండ్ల పాలనలో మీరు చేసిందేమి? అగ్గిపెట్టెంత ఇంటిలో కొడుకు కోడలు ఎ కూతురు అల్లుళ్ళు ఇంటి యజమానులు ఎక్కడుంటారు. మేము కట్టిస్తాము డబుల్ బెడ్ రూం రైలు డబ్బంతా ఇల్లు అని పేదల ఇండ్లను ఉడిపికిచ్చి పందిరేపిస్తిరి కదా !దళితులకు సీఎం చేస్తా దళితులకు 3 ఎకరాల భూమిస్తా అంటిరి ఇచ్చినారానిరుద్యోగ భృతి అంటివి ఇంటికో ఉద్యోగం అంటిరి కనీసం ఊరికో ఉద్యోగమిచ్చారా ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేని మీపాలన కాలంలో పుట్టిన పిల్లలకు రేషన్ కార్డులో నమోదు చేయలేని మీరు ధర్నా చేయడమా! కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న రైతురుణమాఫీ, మహిళలకు ఫ్రీబస్, 500 రూ.ఎకు గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుల గణన, బిసి రిజర్వేషన్ ,ఆత్మీయ భరసా లాంటి పథకాలు ప్రజలకు అందుతుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రియతమా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అబద్దాపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు మీరు చెప్పే బూటక మాటలను ప్రజలు విశ్వసించడం లేదు ఆ ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మండలం ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్ మండల కార్యదర్శి జెట్టి రామూర్తి ఇంద్ర రెడ్డి కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి ఎస్టిసెల్ మండలం అధ్యక్షులు బౌసింగ్ నాయకులు జిల్లా మునీందర్ తేజవత్ సమయ్య నాయక్ బీసీ సెల్ మండలం వైస్ ప్రెసిడెంట్ వైనాల పవన్ రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి మాజీ సర్పంచ్ లు పోలుదసారి భద్రయ్య శంకరయ్య జరుపుల రమేష్ పాల్గొన్నారు

# పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 11 కొండమల్లేపల్లి.




తేది 22.01.2025 నా గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య తన యొక్క రెండు ఆవులను వ్యవసాయ కొట్టంలో కట్టివేయగా అదే రోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు వాహనంలో వచ్చి ఆవులను దొంగలించారని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది.ఇట్టి కేసును చాలెంజింగ్ తీసుకొని ఏఎస్పీ దేవరకొండ, సి ఐ కొండమల్లేపల్లి, గార్ల ఆధ్వర్యంలో ఎస్ ఐ కొండమల్లేపల్లి వారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నేరస్తులను గుర్తించినారు. ఈరోజు వాహనాల తనిఖీల్లో భాగంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో నేరస్తులను పట్టుబడి చేసి విచారించగా వీరి వద్ద నుండి ఏడు గేదెలు మరియు రెండు ఆవులు లను స్వాధీనపరచుకున్నారు వాటి విలువ సుమారు 6 లక్షల రూపాయలు. వారిని విచారించగా ఇట్టి నేరస్తులు డిండి, దేవరకొండ, యాచారం మరియు కొండమల్లేపల్లి ప్రాంతాలలో పశువులను దొంగిలించినట్లుగా ఒప్పుకోలు చేసినారు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడమైనది.నేరస్థుల వివరాలు. 1. గుండెబోయిన రామకృష్ణ %ం/శీ% కృష్ణ %ఝూర%, ముదిరాజ్, %ూఎ%: డ్రైవర్ %=/శీ% తాళ్లగడ్డ మిర్యాలగూడ. %చీ/శీ% పులిపాడు గురజాల గుంటూరు డిస్ట్రిక్ట్ ఆంధ్ర ప్రదేశ్.2. షేక్ యూసుఫ్ %ం/శీ% అహ్మద్ అలీ %ఝూర%: ముస్లిం %ూఎ%: ప్లంబర్, %=/శీ% షాబునగర్ మిర్యాలగూడ నల్గొండ.3. పూల లక్ష్మణ్ %ం/శీ% దుర్గయ్య %ూస్త్రవ: 25 ఝూర%: ముదిరాజ్ %ూఎ%: లేబర్ %=/శీ% పూలగూడెం , చలకుర్తి గ్రామం పెద్దవూర మండలం నల్గొండ. ఇట్టి కేసును దేవరకొండ ఏఎస్పీ , మేడం గారి పర్యవేక్షణలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి మరియు వారి సిబ్బంది హెమ నాయక్ , భాస్కర్, మాజిద్ మరియు రమేష్ చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. దేవరకొండ ఏఎస్పీ గారు ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరిని అభినందించారు మరియు రివార్డులు అందజేశారు.

# కందుకూరు మండల భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో..... నిర్వహించినటువంటి విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద ఎకరానికి 15వేలు రూపాయలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మార్చి 15వేలకు బదులుగా 12వేలు ఇస్తాం అని చెప్పడం..ఇలా సంవత్సర కాలం గడుస్తున్న రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం స్థానిక ఎన్నికల్లో లబ్ధి చెందడం కోసం కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ప్రకటనలు చేస్తున్నారే తప్ప నిజంగా పూర్తిస్థాయిలో అమలు చేయరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రతి గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, అలాగే బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టంగా చేసుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మంద పాండు, బిజెపి సీనియర్ నాయకులు ఎగ్గిడి సత్తయ్య, మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ బిక్షపతి, పర్వతాలు, నరసింహారెడ్డి, భూమిరెడ్డి, బీజేవైఎం నాయకులు దిలీప్ గౌడ్, అనిల్ ముదిరాజ్, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడి పట్ల ఖండన

అర్చక సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 11) సూర్యాపేట:



హైదరాబాదులోని చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, సూర్యాపేట శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడటం సనాతన వైదిక ధర్మం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని దశాబ్దాలుగా దేవాలయాల, హిందూ పరిరక్షణకు, కృషి చేస్తున్నాడని చెప్పారు. రంగరాజన్ పై జరిగిన దాడి గురించి తక్షణమేసిఎం రేవంత్ రెడ్డి స్పందన అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని తీర్చిదిది అందుబాటులోకి తెచ్చిన నవీన్ గుప్తా.

సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 11:




మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోన్ని గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన విషయం విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగంలో లేని విషయం గ్రామ ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తెలుసుకొని పాఠశాల భవనాన్ని తన సొంత నిధులతో దాదాపు పది లక్షల రూపాయలు తో (10,00000) తీర్చిదిద్ది శివంపేట విద్యార్థిని విద్యార్థుల మరియు వారి తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కోరిక మేరకు తీర్చిదిద్ది సర్వాంగ సుందరంగా మోడల్ పాఠశాల వలె తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన నవీన్ గుప్తా కి ధన్యవాదాలు తెలుపుతూ నవీన్ గుప్త ను పాఠశాలకు ఆహ్వానించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ ఆధునిక పాఠశాల వలె తీర్చిదిద్దిన పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు మరియు శివంపేట గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు ఉపదేశించారు .ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు నవీన్ గుప్త గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ బిస్కుందు అంజయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్ భాయ్, బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీ శంకర్ ఇసుగారి శ్రీనివాస్,కమలయ్య గారి వెంకటేష్,వజ్జే శ్రీనివాస్, దేవుని బోయిన కృష్ణ, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, మెతుకు మల్లేష్, షేక్ అలీ బాసంపల్లి నర్సింలు గౌడ్ ,కమ్మరి ఆచారి, రాజుపేట రాములు సరిగారి నారాయణ,లస్కర్ ఆంజనేయులు, మొహమ్మద్ సద్దాం, మ్యాస ఆంజనేయులు, సంఘని శ్యాంసుందర్, కములయ్య గారి రాములు ,పెద్ద కోళ్ల బిక్షపతి, కర్రె మైసయ్య, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, బొట్టు కృష్ణ, వర్రే మహేష్ యాదవ్, శేషని ఆంజనేయులు మరియు పివిజ్ఞి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డు ఇలా ప్రయాణం ఎలా అడుప్పు తప్పితే అదో గతి.

మద్దికుంట. ఇస్సాన్నపల్లి గ్రామాల లింక్ రోడ్డు.నిద్రవస్థలో అధికారులు వచ్చేది శివరాత్రి ప్రయాణికుల. వాహనం అడపుతప్పితే పరిస్థితి ఏంటి.పట్టించుకోని అధికారులు మద్దికుంట శివాలయం కు శివరాత్రి రోజున భక్తుల తాకిడి.రోడ్డు ఆలా ఉంటే భక్తులు ఎలా వస్తారు గ్రామంలో జరిగే శివాకల్యాణనికి పక్క రాష్ట్ర ల నుండి జనం వస్తారు.ప్రజాగొంతుక రామారెడ్డి ప్రతినిది



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు కను భక్తులు వచ్చి రోడ్డు విస్సనపల్లి రామిరెడ్డి బ్రాహ్మణ మధ్యన ఎంక్ రోడ్డు పూర్తిగా చెడిపోయింది ఎన్నిసార్లు అధికార విన్నవించిన ఎవరు కూడా చర్యలు తీసుకోవడం లేదు ఏదైనా బైక్ అదుపు తప్పితే ఆ ప్రయాణం పరిస్థితి ఏంటిది దయచేసి ఆలోచించండి మద్దికుంట గ్రామ శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం అనగానే ముందుగా గుర్తుకొచ్చేది వేములవాడ రాజరాజేశ్వర స్వామి వేములవాడ రాజరాజేశ్వర స్వామికి దర్శనానికి వచ్చేంత జనం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి కూడా జనం వస్తారు మన కామారెడ్డి జిల్లా నుండి కాకుండా పక్క జిల్లాల నుండి మరి పక్క రాష్ట్రం కూడా భక్తులు వస్తారు. రోడిలా ఉంటే ప్రయాణం ఎలా జరుపుతారు విసర్ ఆలోచించండి ఈ రోడ్డున శివరాత్రి వరకు బాగు చేయాలని భక్తులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును తాతగా తాత్కాలికమైన కొద్దిగా వర్క్ చేయాలని చెప్పి కోరుతున్నాను

# చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సియన్ రంగరాజన్ పై

దాడిని తీవ్రంగా ఖండించిన పాస్టర్స్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్
బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 11) సూర్యాపేట:



ఆత్మకూర్ (యస్ ) మండల కేంద్రం నందు పాస్టర్ రెవ తాడంకి కిరణ్ బాబు ఇమ్మానియెల్ ప్రార్ధన మందిరంలో జరిగిన సమావేశంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్,సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై కొందరు మతం ముసుగులో దుండగులు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మత గురువులు ఆధ్యాత్మిక బోధనలు అందించేవారని, దేశ క్షేమం, ప్రజల క్షేమం కోరుకొనే పూజరి అనీ,మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించరాని నేరం అనీ.రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి దుర్మార్గతకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు.వీరు యువతను తప్పుడు మార్గంలో నడిపిస్తూ సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దాడులు హిందూ,ముస్లిం,క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై,వ్యక్తులపై కొన్ని ఆంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖ%శీ%డిస్తున్నట్లు తెలుపుతూ అన్నీ మతాలవారు ముక్తా కంఠంతో దీనిని ఖండించాలని అన్నారు.రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని,వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని,దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారి పైనైనా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ సమావేశంలో ఫాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు బొక్క ఏలియా రాజు,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ జాన్ ప్రకాష్,రెవ.పి. వి.బోయాజ్,రెవ.బానోత్ సుధాకర్,పాస్టర్ బొప్పాని అన్వేష్,పాస్టర్ పుల్లూరు మహేందర్,పాస్టర్ మల్లేపల్లి ప్రకాష్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపిఓ.



శివంపట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 11 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం లోని గోమారం, నవాబుపేట్, బిక్యా తండా,పిల్లుట్ల అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ హిమా భార్గవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అంగన్వాడి ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. టీచర్లు,ఆయాలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# డయాలసిస్ చికిత్సలో వేగం,సమగ్రత అవసరం

సీనియర్ నెఫ్రోలజిస్ట్ డాక్టర్ నిర్మల్ పాపయ్య
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)

డయాలసిస్ చికిత్సలో వేగం మరియు సమగ్రత ఎంతో అవసరమని సీనియర్ నెఫ్రోలజిస్ట్ డాక్టర్ నిర్మల్ పాపయ్య అన్నారు.సోమవారం మూడో డివిజన్ ఆరేపల్లి సమీపంలోని అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో అపోలో డయాలసిస్ క్లినిక్ తన కొత్త డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ పాపయ్య మాట్లాడుతూ మూత్రపిండాల సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చునన్నారు.ఈ డయాలసిస్ సెంటర్ ఆధునిక పద్ధతులతో కూడిన చికిత్సను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అపోలో డయాలసిస్ క్లినిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు భీమా పథకాల సహకారంతో సేవలు అందించడం ద్వారా ప్రతి డయాలసిస్ రోగి తగిన చికిత్స పొందేలా చేయడమే తమ లక్ష్యం అన్నారు.ఎన్ఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ నాయినేని సంపత్ రావు మాట్లాడుతూ తమ హాస్పటల్ లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం,అధునాతన కిడ్నీ చికిత్సను అందించడంలో తాము భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి



జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)

:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వర్గాలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వరంగల్ లోని వారి నివాసంలో మంగళవారం ప్రజా గొంతుక న్యూస్ తో మాట్లాడుతూ,దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ ఎన్నికల్లో కల్పిస్తున్నట్టు ప్రకటించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ వర్గీకరణ చేసి వారికి న్యాయం చేసిందన్నారు.ఎస్టీలకు కూడా అత్యంత వెనుకబడిన వర్గాలకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.ఎస్టీలు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని సూచించారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.

# తూర్పు పెల్లి గ్రామం నుండి కోమటి తండా వరకు బి టి రోడ్ గురించి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు
దేవరకొండ జిల్లా నల్గొండ





దేవరకొండ ఎమ్మెల్యే.నేనావత్ బాలు నాయక్ తూర్పు పల్లి గ్రామం నుండి కోమటి తండ వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి గురించి విన్నపము. పురస్కరించుకొని కోమటి తండా ప్రజలైన మేము తమరి దృష్టికి తీసుకురాదలిచిన విషయం ఏమనగా తూర్పుపల్లి గ్రామం నుండి కోమటి తండ వరకు సుమారుగా నాలుగు కిలోమీటర్ల పొడవు ఉన్న దారి పై ప్రయాణాలు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. అత్యవసర సమయాల్లో, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల అనేక గుంతలు ఉండడం వల్ల ప్రయాణం చాలా ఇబ్బందిగా మారింది. దీనికి సంబంధించి బి.టి రోడ్డు ఇప్పటికే మంజూరు అయినది. తమరు దయతలిచి ఇట్టి పనిని ముందుకు తీసుకెళ్లి త్వరిత కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయగలరని కోరుచున్నాము. అలాగే ఇదే గ్రామ పంచాయతీ పరిధిలోని పోట్య తండ కు సంబందిచి 10000 లీ? మంచినీటి ట్యాంకు కూడా మంజూరైనది. దీని నిర్మాణం కూడా ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా మనవి,( కోమటి తండా,కేశ్య తండ,పొట్య తండ) ప్రజలమైన మేము ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాము. మాపై దయతో పై రెండు పనుల నిర్మాణ కార్యాక్రమాన్ని పూర్తి చేయగలరని మనవి చేస్తున్నాము. కోమటి తండా, కేశ్య తండ, పొట్య తండ ఇంచార్జ్ ఆంబోత శంకర్ కోమటితండా గ్రామంతూర్పుపల్లి

# శభాష్.....జానయ్య

పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య
సమస్య ఉంది అంటే చాలు నేనున్నాను అంటూ వస్తున్న పంచాయతీ కార్యదర్శి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఏడవ వార్డులో మరియు ఐదవ వార్డులో గత కొన్ని రోజుల నుండి కరెంటు సమస్యలు ఉన్నాయి విద్యుత్ దీపాలు వెలగట్లేదు అన్ని సమాచారం తెలియజేయడంతో.... అలాగే. గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన అంబేద్కర్ విగ్రహం నుండి నందిపల్లి రోడ్డు మార్గంలో నూతనంగా ట్రాన్స్ఫారం ని ఫిట్ చేసిన కారణంగా చెట్ల కొమ్మలను నరికి వేయడం జరిగింది వెంటనే పంచాయతీ సెక్రటరీ జానయ్యకి తెలియజేయడం గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ ఒకేసారి తీసుకుని వచ్చి ఆ చెత్త చెదారం అంతా తీసేయడం అలాగే ఈరోజు వీధి దీపాలు అన్ని స్తంభాలకు ఫిట్ చేయించడం ఇంకా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా నాకు తెలియపరచండి అని ఎస్ జానయ్య పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు




# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన కొలన్ హనుమంత్ రెడ్డి

## ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ల అధికారులు సమన్వయ లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తి చేయలేక పోయినందున స్థానిక ప్రజల ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా మంగళవారం రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కొలను హన్మంత్ రెడ్డి.రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# పండిట్ దీన్ దయాల్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

ఏకాత్మ మానవతవాదం ప్రవచించిన మహనీయుడు అంత్యోదయకు ఆద్యుడు జాతీయవాదానికి పద నిర్దేశకుడు భరతమాత ముద్దుబిడ్డ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయల్, బిజెపి దళిత మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలేపాక జనార్ధన్,బిజెపి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మైదం సుదర్శన్,బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు,41వ డివిజన్ ప్రెసిడెంట్ కర్ని వాసు, బోరిగం నాగరాజ్,మేకల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నా కార్యకర్తలే నాబలం....నా బలగం

ఏశముని కుమార్ అభ్యర్థిగా నిలబడితే అండగా నేనుంటా... మాజీ మంత్రి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుమార్ ఈరోజు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా.... కలవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా నేను వార్డ్ మెంబర్ కి పోటీ చేస్తాను అని చెప్పడం జరిగింది... వెంటనే నేను నీ వెంట ఉంటాను అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు ఇదేవిధంగా ప్రతి కార్యకర్త ముందుకు రావాలి అని ప్రతి కార్యకర్తకు పిలుపునివ్వడం జరిగింది

# వ్యాధిగ్రస్తులైనదంపతులకు ఆర్థిక సహాయం అందజేసిన...

గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

గద్వాల జిల్లా గద్వాల మండలంబీరోలిగ్రామానికి చెందిన మద్దిలేటి(55) దంపతులకుఇద్దరుపిల్లలుఅమ్మాయి,అబ్బాయి అమ్మాయికిపెళ్లిచేయడం జరిగింది. అబ్బాయి ప్రస్తుతంచదువుతున్నాడు. మద్దిలేటి కి లివర్ ప్రాబ్లం వల్ల ఒకసారి మేజర్,ఆపరేషన్,చేయడం జరిగింది. మరలఒకసారి కూడా ఆపరేషన్ చేయాలనీ డాక్టర్స్,చెప్పారనీ,అంతేకాకాతనభార్యగోపాలమ్మ కుకూడాతీవ్రమైన అనారోగ్య పరిస్థితులు ఉన్నాయి ఆమె కూడా ప్రస్తుతంహాస్పిటల్లోట్రీట్మెంట్, చేసుకుంటుంది ఇద్దరుకూడా,హాస్పిటల్లో ఉండడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని హాస్పిటల్ ఖర్చులకోసం సోషల్ రెస్పాన్సిబిలిటీ టీంను సంప్రదించి,రిక్వెస్ట్,చేయడంతో,సామాజికబాధ్యతగా భావించిన టీం సభ్యులు అశోక్ సారథ్యంలోబీరోలిగ్రామానికివెళ్లిమద్దిలేటినీ,పరామర్శించి టీమ్ సభ్యులచేతులమీదుగారూ37421/-రూపాయలు అంద చేశారు. ఈ,కార్యక్రమంలోరాఘవేంద్ర, సంజీవ్ కుమార్, బెంజవేన్, దానయ్య, అశోకు తదితరులు పాల్గొన్నారు.



# తూర్ పెల్లి కోమటి తండాలో బోర్ వేయించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 డివిజన్ ప్రతినిధి దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ నియోజకవర్గం నేనావత్ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామం తూరుపల్లి కోమటి తండలో.బోరు మోటరువేయడం జరిగింది.మా కోమటి తండకుఎటువంటి ఇబ్బంది లేకుండా వాటర్ సౌకర్యం.ఎటువంటి ఇబ్బంది లేకుండా నేనుమీ కోమటి తండాకునేను నేనావత్ ఎమ్మెల్యే బాలు. నాయక్ సమస్యలు.తెలుసుకుంటానే కోమటి తండా ప్రజలందరూచాలా మనసు పూర్తిగా ఇష్టపూర్తిగా ఏ కష్టం రాకుండా చూసుకున్నావాసమస్యలు .ఇన్చార్జి ఆంబోతు శంకర్.రమేష్ శంకర్ గణేష్ పాండు.పైరాలకొండలు కుంభం వెంకటయ్యబొడ్డుపల్లి గ్రామపంచాయతీఇన్చార్జి మెకానిక్ రాజుఇది మనవి

# దిగ్విజయంగా ముగించిన హనుమాన్ చాలిస్ పారాయణ మహోత్సవం

ప్రజా గొంతుక పెబ్బేరు: పెబ్బేరు పుర పట్టణంలో






హిందూ జాగృతం బృందం ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం మన పెబ్బేరు లో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని సంకల్పించిన కార్యక్రమం హై స్కూల్ దగ్గర ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు దిగ్విజయంగా ప్రారంభించి ముగించడం జరిగింది. ముందుగా భక్తాంజనేయ స్వామి వారికి హిందూ జాగ్రత్త బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిలి ఏడవలి ఐదు పర్యాయాలు హనుమాన్ చాలిస్ పారాయణం చెయ్యడం జరిగింది. శ్రీరామనామ స్మ రణ తో హనుమంతుల వారి నామ జపంతో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం మారు మోగిపోయింది. ఇదేవిధంగా ప్రతి మంగళవారం కూడా హనుమాన్ చాలిస్ పారాయణం హిందూ జాగ్రత్త ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది.

# నేను సైతం.....సర్పంచ్ ఎంపీటీసీ బరిలో ఉంటాను

ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్న గణపురం మహేందర్
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పెద్దపులి నాగారం గ్రామంలో రోజురోజుకు వేడెక్కుతున్న రాజకీయం.... నేడు గణపురం మహేందర్ మాట్లాడుతూ..... నేను సర్పంచ్ అయిన వెంటనే ప్రతి ఇంట్లో ఆడబిడ్డ ఉన్నట్లయితే ఆడబిడ్డకు అండగా ఉంటూ పదివేల రూపాయలతో పాటు పుస్తెమెట్టలు ఇప్పిస్తానని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఎవరైనా అనివార్య కారణాలవల్ల ఇంట్లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్థికంగా ఆదుకుంటాను. క్రీడాకారులకు సంవత్సరానికి 50వేల రూపాయలు ఇస్తాను గ్రామ పంచాయతీలో పని చేసే పంచాయతీ సిబ్బందికి ప్రతి సంవత్సరం నూతన వస్త్రాలు ఇస్తానని గణపురం మహేందర్ తెలియజేయడం జరిగింది

# పదోన్నతి పాటు బాధ్యతను కూడా పెరుగుతాయి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ.ఎస్.ఐగా విధులు ఎస్.ఐలు పదోన్నతి పొందిన సంపత్,యాదగిరి,విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని,పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు బంగం కలిగించే రీతిలో వ్యహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు

# చిన్నారి రిధ పుట్టినరోజు వేడుకలకు హాజరైన శుభాకాంక్షలు తెలియజేసిన రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):




వరంగల్ కొత్తవాడ లోనీ చిన్నారి రిధ పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించన ఏఐటియుసి అనుబంధం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మరియు ఎన్ హెచ్ ఎం హనుమకొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ ఓషపాక సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో విఠలేశ్వర మందిరం

ప్రజా గొంతుక న్యూస్



హరినామా సప్తహ కార్యక్రమంలో మంగళవారం. గథ పారాయణం ముగింపు చేసారు.వారం రోజుల ఈ హరి భక్త పారాయణం వర్కరి సంప్రదాయంగా చేయటం జరిగింది. ప్రతి రోజు మహారాజ్ రెడ్డి వీరేశం యొక్క కీర్తనలు చేస్తూ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రవచనకారులు భక్త జనులకు మంచి భక్తి భావనతో పాండురంగాదర్శనం చేసుకోవాలి అన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తడ్కల్ గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం

# సంతు సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

మహమ్మదాబాద్ ఫిబ్రవరి 11
ప్రజా గొంతుక న్యూస్

మహమ్మదాబాద్ శ్రీ శ్రీ శ్రీ సంత్ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్ అధ్యక్ష్యాతన వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంమక్తావెంకటాపూర్ తండాలో జరిగే 286వ సేవాలాల్ మహారాజ్ జయంతివేడుకలు తాలూకా స్థాయి ప్రోగ్రామ్ ను ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరిగింది...గండీడ్ మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, మాజీ యం పీ టి సి సునితా మెహన్ నాయక్ , గండీడ్ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోట్యానాయక్, లొక్యానాయక్ వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గిరిజన బంజారా సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నాని.. 15.02.2025 శనివారం నాడు ఉద్యోగులు నిరుద్యోగులు, గిరిజన బంజారా వివిధ సంఘాల నాయకులు, గిరిజన బంజారాలి మహిళా ఉద్యోగులు, నిరుద్యోగులు,సోదరీమణులు, తండోప తండాలుగా వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం మక్త వెంకటాపూర్ తండాకు తరలి రావాలని తమ అందర్నీ ప్రత్యేకఆహ్వానం పలుకుతూ అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఉమ్మడి గండీడ్ మండలం ప్రజలు తప్ప కుండా రావాలని ఈ సందర్భంగా కోరారు



# రంగారాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన దీక్ష

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ ఎం వి రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తెలంగాణ అర్చక సమాఖ్య దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్యవేదిక జెఏసి ఛైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ పిలుపు మేరకు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ,హిందూ ధర్మపరిరక్షకులైన అర్చకులపైన, సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని, సమాజమంతా బాగుండాలని కోరుకొని నిత్యము దైవ ఆరాధనలో ఉండే అర్చకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు.మరోమారు ఏ అర్చకుడిపై కానీ ఆలయాలపై గాని దాడి జరగకుండా చూడాలని హెచ్చరిస్తూ తదనుగుణంగా ప్రభుత్వాలు అర్చకులకు ఆలయాలకు భద్రత కల్పించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య ఉమ్మడి నల్గొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీర భద్ర శర్మ, వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానూజా చార్యులు, బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు చకిలం రాజేశ్వర్ రావు, హిందూ ఐక్య వేదిక కన్వీనర్లు పర్వతం శ్రీధర్, నాగవెల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, అర్చక స్వాములు, రెంటాల సతీష్, భట్టారం వంశీ కృష్ణ, శ్రీధరా చార్యులు, సంకర్షణాచార్యులు శ్రీహరి ఆచార్యులు, సాగర శర్మ, మరింగంటి శ్రీనివాసా చార్యులు వికాస తరంగిణి, ఆండాళ్ గొష్టి మహిళా భక్తులు పాల్గొన్నారు.

# నూతన సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లి కి ఘన స్వాగతం పలికి సన్మానించిన సిపిఎం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జాన్ వెస్లీ తొలిసారి చౌటుప్పల్ రావడంతో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన సిపిఎం జిల్లా మండల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ,జహంగీర్ మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.జాన్ వెస్లీ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు రైతులు శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా ఉంది సిపిఎం పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాం.కేవలం కార్పొరేట్ సంస్థలు, దోపిడి వర్గాలకు అనుకూలంగా ఉంది అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్థా నన్న ఆరు పథకాలు అటకెక్కించారు నిన్న చిలుకూరు బాలాజీ దేవాలయంలో పూజారి రంగరాజన్ మీద ఇనా దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ గాడి తప్పింది, ఈరోజు వారిని పరామర్శించి వచ్చాం బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఎల్లప్పుడూ సిపిఎం పార్టీ పోరాడుతుంది అని తెలిపారు.



# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డి ఈ యాదయ్య, జ్యోతి, వినీల్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుమారుని పెళ్లిలో కలిసిన 37 ఏళ్ల స్నేహ బంధం.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల



పూర్వపు మహబూబ్ నగర్ జిల్లా వడ్డేపల్లి మండలంరామాపురంగ్రామములోనీ జిల్లా ప్రజా పరిషత్పాఠశాలనందు1987–88బ్యాచ్,కిచెందినపూర్వపు,విద్యార్థులుజోగులాంబ గద్వాల జిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,పట్టణంలోక్లాస్,మేట్,తిరుమల రావు కుమారుని వివాహంలో పాల్గొని తమతమఆహోభావాలనువ్యక్తపరచుకొని(37)సంవత్సరాల,తర్వాతమనమందరంకలుసుకోవడంచాలా ఆనందంగా ఉందనిపూర్వపువిద్యార్థులు అన్నారు.చాలా సంవత్సరాల క్రిందటవిడిపోయిఎవరెవరు ఎక్కడ స్థిరపడ్డారో కూడాఒకరికొకరు తెలి యదు కానీ, ఉరుకుల పరుగుల జీవితంలో దూరమైనస్నేహబంధాలు తిరిగి ఒక వివాహ వేడుకల్లో పాల్గొని తమ హావ భావాలను వ్యక్తం చేస్తూఆనందంగాఉత్సవాల మధ్య గడిపారు.వివరాలలోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో 1987– 88 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకొని తమఆత్మీయసమ్మేళనానికి(26)మందిహాజరైనట్లుపూర్వపువిద్యార్థులు తెలిపారు. గత కొంతకాలంగా క్లాస్ లీడర్,సీనియర్,జర్నలిస్ట్ పెద్ద ఇస్మాయిల్ సారథ్యంలో పాత మిత్రులు ఫోన్ నెంబర్లు సేకరించి ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నట్టు సీనియర్ జర్నలిస్ట్ పెద్ద ఇస్మాయిల్ తెలిపారు. ఈ బ్యాచ్లో దాదాపు (8) మంది దాకా కానరాని లోకానికి వెళ్లిపోయారని ఈ సందర్భంగా వారిని గుర్తు చేసుకున్నారు.గుమగుమల వంటకాల విందు చేసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొనిచేదుఅనుభవాలు తిరిగి రావద్దని ఒకరినొకరుపలకరించుకుంటూమాట్లాడుకున్నారు.ఈకార్యక్రమాన్నివిజయవంతం చేసేందుకు నిర్విరామంగాకృషిచేసినసీనియర్ జర్నలిస్టు పెద్ద.ఇస్మాయిల్,తిక్కయ్య, రాధాకృష్ణారెడ్డి వారి తోటి మిత్రులకు పెళ్లి కుమార్ నీ తండ్రి తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలోవీరితోపాటు రామ్ భూపాల్ రెడ్డి, పుల్లారెడ్డి, తిమ్మయ్య శెట్టి, సుబ్బారెడ్డి, ప్రభుదాసు,వెంకటస్వామి,వెంకటేష్, లక్ష్మయ్య శెట్టి, డాక్టర్ గొల్ల. కృష్ణయ్య, నాద గౌని దామోదర్ రెడ్డి, నాద గౌని జగన్మోహన్ రెడ్డి, ఎద్దుల దేవేందర్ రెడ్డి,చంద్రశేఖర్ శెట్టి, హనుమంతరావు, నాగరాజు,పెద్దబాబు, కమతం. సత్య రెడ్డి, ఊర.జగదీశ్వర్ రెడ్డి, ఈశ్వరన్న,నాగమద్దిలేటిరాముడు, లక్ష్మిరెడ్డి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్ కు సహకరిస్తాం

రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :





– స్కిల్స్ యూనివర్సిటీ, అంకుర సంస్థల ఆవిష్కరణ కేంద్రంగా ఉన్న టి.హబ్,టి.వర్క్స్ లాంటి సంస్థలను బహ్రెయిన్ లో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భారత్ లో ఆదేశ రాయబారికి హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన బహ్రెయిన్ రాయబారి అబ్దుల్ రహమాన్ అల్ గావుద్, బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు చేసిన వినతికి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ సందర్భంగా తనను బహ్రెయిన్ పర్యటనకు రావాల్సిందిగా రాయబారి కోరడం పట్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం సహకరిస్తే ఆ రెండు సంస్థలలాంటివి తమ దేశంలో కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు బహ్రెయిన్ ప్రతినిధి బృందం రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కోరింది. తాము ఏర్పాటు చేసిన స్కిల్స్ యూనివర్సిటీని పరిశ్రమలే నిర్వహించి తమకు అవసరమైన నైపుణ్యంలో యువతకు శిక్షణ ఇస్తాయని రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారికి తెలిపారు. విద్యా సంస్థలకు,పరిశ్రమలకు మధ్య స్కిల్స్ యూనివర్సిటీ వారధిగా పనిచేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. 'రాష్ట్రంలో ఏటా 2లక్షల మందికి పైగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు,లక్ష మంది వరకు సాధారణ గ్రాడ్యుయేట్లు చదువులు పూర్తి చేసుకుంటున్నారు. వీరందరు తమకు ఇష్టమైన రంగంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందేలా స్కిల్స్ యూనివర్సిటీ సహకరిస్తుంది. ఈ తరహా ప్రయోగం దేశంలో మరే రాష్ట్రంలో జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి చొరవతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ)తో విద్యార్థుల మార్పిడి, బోధనాంశాలను ఇక్కడ ప్రవేశపెట్టడంపై ఒప్పందాలు చేసుకున్నాం'.స్కిల్స్ వర్సిటీలో 33 రంగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.విద్య,ఆరోగ్య రంగాలపై తెలంగాణా ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని ఆయన తెలిపారు. బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ రంగాల్లో ఉన్న అవకాశాలపై పెట్టుబడులతో ముందుకు రావాలని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో కూడా అపార అవకాశాలున్నాయని తెలిపారు. హైదరాబాద్ నైపుణ్యం ఉన్న ప్రతిభావంతుల కేంద్రమని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఇక్కడ మౌలిక సదుపాయాలకు కొదవలేదని ఆయన అన్నారు.' ప్రపంచ దేశాలకు సరఫరా అవుతున్న వ్యాక్సిన్లలో 40 శాతం హైదరాబాద్ లో తయారవుతున్నాయి. దేశంలో 33 శాతం జనరిక్ ఔషధాలు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ప్రయివేట్ రంగానికి అవకాశం కల్పించడం, ఇక్కడ రక్షణ రంగ పరిశోధన సంస్థలు ఉండటం కూడా కలిసి వచ్చిందని వెల్లడించారు. కృత్రిమ మేథలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. టి హబ్, టి వర్క్స్ సిఇఓలు, స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో వర్చువల్ కాన్ఫరెన్స్ కు ఏర్పాటు చేయిస్తానని బహ్రెయిన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అల్ కూహెజి, టిజిఐఐసి సిఇఓ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి ఖండించిన టీఎస్ఎస్ఓ

పరామర్శించిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

ప్రజా గొంతుక,/రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఇటీవల దాడికి గురైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్‌ను ఆయన నివాసంలో కలుసుకుని, టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ పరామర్శించారు. ఆయనతో పాటు రఘు ముదిరాజ్, సుధాకర్, సంపత్ పాల్గొన్నారు.శాంతిభద్రతల క్షీణతపై ఆగ్రహంఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయనే దానికి ఈ దాడి సంఘటన ఒక నిలువెత్తు నిదర్శనమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడి చేసిన వారు ఏ ముసుగులో ఉన్నా, ఏ ఎజెండాతో దారుణానికి ఒడిగట్టినా, వారిని ఉక్కుపాదంతో అణచివేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది."అర్చకుల కుటుంబ సభ్యులపై కూడా ఇలాంటి దాడులు జరిగితే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.రంగరాజన్ కుటుంబానికి భద్రత %-% ప్రభుత్వానికి డిమాండ్చిలుకూరు బాలాజీ ఆలయానికి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఉన్నారని పేర్కొంటూ, ఈ ఘటన దేవుడినే అవమానించినట్టే అని లక్ష్మీ నివాస్ అన్నారు. అత్యవసరంగా. రంగరాజన్ కుటుంబానికి పూర్తిస్థాయి భద్రత కల్పించాలి,దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి,ఈ దాడిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడి పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్ ప్రజా గొంతుక ఫిబ్రవరి 11 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలంలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఉస్మాన్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ.మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడి అత్యంత హేయమని,రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడి తీవ్ర ఖండనీయమని అన్నారు.తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని,ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న రంగరాజన్ లౌకికవాది,ప్రజాస్వామ్యవాది,ఉన్నత విద్యావంతుడు,పరమత సహనం కలిగిన వ్యక్తి అని అన్నారు.అలాంటి వ్యక్తిపై మతోన్మాద మూకలు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు.రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై,మరెవరిపైనైనా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,మతం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొందరు మతోన్మాదులు ఎంత విద్వేషం వెళ్ళగక్కుతున్నా ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం వల్లనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపించారు.చిలుకూరు బాలాజీ ప్రధాన పూజారిపై జరిగిన దాడి అలాంటి ధైర్యమేనన్నారు.ఈ మీడియా సమావేశంలో జబ్బార్,షబ్బీర్,జమీర్,యాకూబ్,జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ పర్యటన....

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 11 (ప్రజాగొంతుక):

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ,ట్రాఫిక్ సి పి జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి గారు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్ ,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు .ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు .పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు .ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



ప్రజా గొంతుక
బుధవారం 12 ఫిబ్రవరి2025

## తెలుగు భాష ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ మీటింగ్ లో భాగంగా వివిధ మండలాల జూలపల్లి ధర్మారం ఎలిగే డు సుల్తానాబాద్ సంబంధించిన తెలుగు భాష ఉపాధ్యాయులకు ఐ ఎఫ్ పి పానెల్ బోర్డ్స్ వినియోగంపై శిక్షణ విధి విధానాలు సూచించారు కాంప్లెక్స్ కంట్రోల్ హెడ్మాస్టర్ కంట్రోల్ గంద్ర దేవేందర్ రావు మరియు ఎంఈఓ ఏ నరేంద్ర చారి పాల్గొనిపలు సూచనలు చేశారు పదో తరగతిలో తెలుగు భాష అత్యధిక మార్కులు సాధించుటకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు

## త్రిశక్తి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

వలిగొండ ఫిబ్రవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం వలిగొండలో త్రీ శక్తి.ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టేడి జనార్దన్ రెడ్డి. బత్తిని నగేష్ .సహదేవ్ .ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## మీ సేవ వెబ్ సైట్ లో రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):





టీ.జీ రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణ అంశంలో నెలకొన్న గందరగోళానికి పౌర సరఫరాల శాఖ తెరదించింది.కొత్త దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది.మీ సేవా అధికారులతో సమావేశమై చర్చించిన మీదట ఈ నిర్ణయం తీసుకుంది.దీంతో మీ దరఖాస్తుల స్వీకరణ ఆప్షన్ ను అధికారులు పునరుద్ధరించారు.ఫలితంగా మీసేవ వెబ్ సైట్ లో కొత్త రేషన్ కార్డుల స్వీకరణ ప్రక్రియ సోమవారం సాయంత్రం నుండి మొదలైంది రేషన్ కార్డు లేని వారు అందరూ సద్వినియోగం చేసుకోగలరు.

## గచ్చిబౌలి డివిజన్ ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో గచ్చిబౌలి డివిజన్ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తా ....

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 11 (ప్రజాగొంతుక):



గచ్చిబౌలి డివిజన్‌ను కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌గా గెలిచి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఎన్టీఆర్ నగర్‌లోని కార్పొరేటర్ వారి కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,పార్టీ, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు గంగాధర్ రెడ్డి గారిని కలసి,శాలువాతో సత్కరించి, బొకేలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో జీహెచ్ఎంసీ నుండి రూ.107 కోట్లతో, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ నుండి రూ. 44 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, తాను గెలిచినప్పటి నుండి సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, అంతర్గత రోడ్లు, పార్కుల అభివృద్ధి, మోడరన్ డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాలనీల అభివృద్ధినానక్ రామ్ గూడ, గౌలిదొడ్డి, గోపన్ పల్లి, గోపన్ పల్లి తాండా, ఎన్టీఆర్ నగర్, తాజ్ఆ నగర్, సాయి ఐశ్వర్య, సాయి వైభవ్, నల్లగండ్ల, టెలికం నగర్, మధురానగర్, ప్రశాంత్ హిల్స్, రాయదుర్గం, హుడా కాలనీ మొదలైన అన్ని ప్రాంతాల్లో డ్రైనేజ్, రోడ్లు, పార్కుల అభివృద్ధి.నీటి సమస్య పరిష్కారం %డ% సివరేజ్ వ్యవస్థగచ్చిబౌలి డివిజన్‌లో సివరేజ్ లైన్ విస్తరణ, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం కోసం 90-రోజుల ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం.పురాతన నీటి పైపులైన్‌లను ఆధునిక పైపులైన్‌లతో మార్చి, నీటి సరఫరా వ్యవస్థ మెరుగుపరిచాం.డ్రైనేజ్ సమస్యలను తగ్గించేందుకు కొత్త %ఖ+ణ% లైన్లు %డ% మోడరన్ సెవరేజ్ సిస్టమ్ ఏర్పాటుచేశాం.పరిపుష్టమైన మంచినీటి సరఫరా కోసం కొత్త మోటార్‌లు %డ% పంప్‌హౌస్‌లు.వర్షాకాలంలో వరద నీటి ప్రవాహాన్ని తగ్గించేందుకు స్టోర్మ్ వాటర్ డ్రెయిన్‌ల నిర్మాణంపర్యావరణ పరిరక్షణ %డ% చెరువుల అభివృద్ధిగోపన్‌పల్లి తండా,నల్లగండ్ల చెరువు, ఖాజాగూడ చెరువుగ్ సంరక్షణ, అభివృద్ధి.ప్రజలు ఏ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని గంగాధర్ రెడ్డి గారు తెలిపారు.ప్రజలు నమ్మకంతో తనను గెలిపించినందుకు గంగాధర్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలుపుతూ, గచ్చిబౌలి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసి, అత్యాధునిక సౌకర్యాలతో ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, బస్తి వాసులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ నేషనల్ కబడ్డీ కెప్టెన్ గా నౌషిన్...

అభినందించిన మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్, సిబ్బంది..
ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

ఆల్ ఇండియా నేషనల్ కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ టీం కెప్టెన్ గా నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న నౌషిన్ ఎంపికైంది. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 తేదీ వరకు కరీంనగర్లో జరిగిన తెలంగాణ పోలీస్ మూడవ స్టేట్ మీట్లో యాదాద్రి భువనగిరి జోన్ కెప్టెన్ గా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబరచడంతో తెలంగాణ స్టేట్ పోలీస్ టీం కబడ్డీ కెప్టెన్ గా నౌషిన్ ను నియమించారు. పంజాబ్ రాష్ట్రంలో మార్చి 2 వ తేదీ నుంచి జరగనున్న ఆల్ ఇండియా నేషనల్ పోలీస్ కబడ్డీ స్పోర్ట్స్ మీట్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా నల్లగొండ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్ మంగళవారం నౌషిన్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఆల్ ఇండియా కబడ్డీ స్పోర్ట్స్ మీట్ లో ఉత్తమంగా రాణించి నల్లగొండ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా, నౌషిన్ ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలుమార్లు ప్రాతినిధ్య వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు ఈ. వెంకటేశ్వర్లు, బొల్లెద్దు వెంకటయ్య, సిబ్బంది షర్ఫుద్దీన్, శ్రీనివాస్, జలీల్, రమేష్, అనూష, మౌనిక, విజయ తదితరులు ఉన్నారు.

## మనిషి- మాయాజాలం....

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

ముసుగేసుకున్న
    మునుపెన్నడు
లేని విధంగా
    మాటల మూటలతో
నడకల నాట్యంతో
    నగుబాటు అవుతున్నావా
నడక నేర్చిన మనిషినని
    పొగుడుకుంటున్నావా
ఈ చిత్రాన్ని చూసేది
    పసిగట్టేది మనిషేనని
మరిచిపోయావా
    మారువేషంలోనీ మనిషి
మనుషులకు చెప్పవా
    నీ నిజం, నీ తత్వం
నాదేనని భావించినప్పుడు
    నలుగురు నీవాళ్లే
పరులదని భావించిన పిమ్మట
    పరగేడతావు పక్కవాన్ని
నెట్టేసి, పడేసి
    తొక్కేసి తోపులాటలో
సుఖ సంతోషాలను
    నిర్వచించిన నువ్వే
నీకే సొంతమైన
    రోజు సాటి లేదు నీకు
సమాజమంతా మంచేనని
    భావించిన రోజు
కాస్త బాధ కలిగిన
    భరించలేనితనం
దేనికి నిదర్శనం, సంకేతం
    సృష్టించిన మానసికమైన
అందాలు, శారీరకమైన
    సుఖాలు, పేరు ప్రతిష్టలతో
    పరువులు, తాత్కాలికమైనవి
    అని మరిచినావా
జీవిత ఆయుష్షు
    తెలిసిన జీవి
నటన జీవితాన్ని
    నాటకీయ జీవితాన్ని
కూడు పేరుతో
    గూడుపురానం

నీడ పేరుతో
    నిలువెత్తు దహనం
నీటికై జరుపుతున్న
    జల యుద్ధాలు
నిప్పుల కొలిమిలో
    నిజాలను కాల్చె
నియమా నిబంధనలను
    ఏర్పరచుకున్న
నింగిని తాకిన
    నీ రూపం ఏరగరా
బంధాలను, బంధుత్వాలను
    బలమైన పునాదులుగా
కులాలను, మతాలను
    పెట్టని గోడలుగా
దైవత్వం పేరుతో
    దహించుకుంటున్న
సాటి మనుషుల
    సాయం పొందలేవా
ఎక్కడికి నీ ప్రయాణం
    భూ తలాన్ని
ఆక్రమించిన నీవు
    నీటిపై ప్రయాణం
సాగిన అలలతీరుల
    ఆకాశం అంచును
ముద్దాడిన అందమైన
    వర్ణనలకు, అందర మనిషి
అంతరాలు లేని
    సమాజం సృష్టించరా
పొందలేవా
    పొరుగు తత్వం
ఉండలేవా
    ఉమ్మడిగా
నియంత్రించుకోరా
    నిన్ను నువ్వే
అర్థం చేసుకో
    ఆలోచనల సరళిని
ఆయుష్షు పరిమితిని
    పుట్టిన తీరున
పురుడుబోసుకోలేదు
    ఏ పాపాలను
పోయేటప్పుడు
    పాత రేయ్యలేదు
పాటించిన
    పాఠ్యాంశాలను
జీవితపు అంశాలను
    ఆది అంతిమాల
ఆడుతున్న ఆట
    నీదొక్కరిదినని
మరువకు
    నకలుగా ఉన్నారని

మరువకు
    నీవేనని నిజమేరుగు
ఒల్లును దాచే
    తనంతో పెరిగే
దుర్గుణాలను చెరపర
    చేరచబట్టి
చంచలమైన ఆరాటానికి
    చదరంగం పోటీలకు
చెక్కరాజి
    చెక్కుచెదరని
సుద్గుణాల
    సువిశాలమైన నీతిని
వనరులను
    ఆస్వాదించడానికి
వేసిన ఎత్తులను
    సహజపు తీరును
చెడపకురా
    సహజమైన
బానిస తత్వం
    నిండైన మొండితనం
వనగూరిన
    జంతువులతనాన్ని
జాగ్రత్తగా పరిశీలించరా
    జాతర ,జాగరాల
మధ్యన జీవిస్తున్న
    జగన్నాటక సూత్రధారి
జగమెరగారా
    మెలగరా
మీమాంసల
    మాయ మనిషి!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు..



నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.
ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.

జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన అక్రమ డంపింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్ మండల పరిధిలోని ఇసుక రీచ్ లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఇసుక రవాణా చేయరాదని, ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించవలసిందిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి సీఐ కొండల్ రెడ్డి ఎస్సై డి సైదులు ఉన్నారు

# ఒక అర్చకుడి పై దాడి..దైవభక్తికేఅవమానం

నిందితులను కఠినంగా శిక్షించాలి టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



ఇటీవల దాడికి గురైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్‌ను ఆయన నివాసానికి వెళ్లిపరామర్శించిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ రఘు ముదిరాజ్ సుధాకర్ సంపత్ రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితికి ఈ దాడి సంఘటన నిలువెత్తు నిదర్శనమని లక్ష్మీ నివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడి చేసిన ఏ ముసుగులో ఉన్నా, ఏ ఎజెండాతో ఇలాంటి దారుణానికి ఒడిగట్టినా, వారిని ఉక్కుపాదంతో అణచివేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని లక్ష్మీ నివాస్ స్పష్టం చేశారు.భగవంతుని సేవలో నిమగ్నమైన రంగరాజన్ కుటుంబ సభ్యులకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, ఇక రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.చిలుకూరు బాలాజీకి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఉన్నారని, స్వామివారి సేవలో నిమగ్నమైన కుటుంబాన్ని అవమానించడం అంటే అది దేవుడినేఅవమానించినట్టేనని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని లక్ష్మీ నివాస్ డిమాండ్ చేశారు. రంగరాజన్ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన "రిపోర్టర్ లు"

సీఐ కి పుష్పగుచ్చం అందజేస్తున్న రిపోర్టర్లు ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి (నవీన్):

గ్రేటర్ వరంగల్ మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం ని "ప్రజా గొంతుక" వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ గ్యాదే నవీన్,"మన సాక్షి గొంతుక"వరంగల్ రిపోర్టర్,సంగి నాగేందర్,కన్నాల రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది.అనంతరం వారు సీఐ వెంకటరత్నం తో మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో పలు అసాంఘిక కార్యక్రమాలపై సీఐ కి వివరించడం జరిగింది.అందుకు స్పందించిన సీఐ వెంకటరత్నం స్టేషన్ పరిధిలోని సమస్యలపై తక్షణ చర్యలు చేపడతామని అన్నారని రిపోర్టర్లు నవీన్,నాగేందర్,రవి తెలిపారు.

# గొప్ప మనస్సు కల్గిన మనిషిని కోల్పోయాం

- సాయిదీప్ రమేశ్ అన్న అకాల మరణం తీరని లోటు
- కుటుంభాన్నికి ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)మెదక్ పట్టణంలోని ప్రముఖ వ్యాపార వేత్తగా పేరు గఢించిన సాయిదీప్ సూపర్ స్టోర్ రమేశ్ అన్న అకాల మరణం తీరని లోటని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళవారం ఉదయం సాయిదీప్ రమేశ్ అన్న మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంచి మనస్సును కలిగి ప్రతి ఒక్కరికి సహాయం అందించే మనసత్వం కల్గిన మహామనిషి సాయిదీప్ రమేశ్ అన్న మరణం విచారకరం అని, వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అసెంబ్లీ ప్రాంగణంలోని కమిటీ హాలులో పీఏసీ సమావేశం



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 11 (ప్రజాగొంతుక): వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగం ఆడిట్ పేరాల పై అసెంబ్లీ ప్రాంగణంలోని కమిటీ హాలులో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యులు టి.భాను ప్రసాదరావు , రేవూరి ప్రకాష్ రెడ్డి , అహ్మదిబిన్ అబ్దుల్లా బాలల , అకౌంటెంట్ జనరల్ , పి. మాధవి అసెంబ్లీ లేజిస్లేచర్ డాక్టర్.వి నర్సింహా చార్యులు వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు ఇతర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు.,పేద ప్రజలు ఎవరు వైద్యం కోసం ఇబ్బది పడకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షల కోసం వచ్చే వారికి అన్ని రకాల వసతులు కల్పించాలని, వైద్య పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడలని అన్నారు. వైద్య పరీక్షల కోసం వాడే పరికరాల వాడకం, నిర్వహణ సక్రమంగా చూడాలని , నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ ను మెరుగుపచాలని, బస్తీ దవాఖానలలో వైద్య నిర్వహణ పనితీరు మెరుగుపర్చాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని, నిత్యము పర్యవేక్షణ చేయాలని %ూాజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఆడిట్ పేరా 3.7 క్రియ రహిత పరికరాలు, ఆడిట్ పేరా 3.5 మానసిక ఆరోగ్య సంస్థ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు గూర్చి. ఆడిట్ పేరా 3.4 రక్త భాగాల కారకాల యూనిట్ల పనితీరు , ఆడిట్ పేరా 3.10 పీజీ సీట్ల పెంపు కోరుకు ,ప్రభుత్వ కళశాలను బలోపేతం మరియు ఉన్నతికరణ చేయడం , ఆడిట్ పేరా 3.11 పనిచేయని మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ల గూర్చి సవివరంగా చర్చించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి...







ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలంజనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చనపేట క్లస్టర్ 2 ఇంచార్జిలు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు వాంకుడోతు అనిత , ఉల్లెంగుల నర్సింగ్ ,పట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్ మరియు రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఈర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్ర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ రెడ్డి, ఎంపిటిసిల పొరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ లు బచ్చన్నపేట మండలంలోని నారాయణపూర్ ,పోచన్నపేట, ఇటుకలపల్లి గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో సన్నహాక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.కార్యకర్తలం అందరంకలిసి కట్టుగా వుండి మన పార్టీ చూసిన అభ్యర్థిని అత్యాధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరడం జరిగింది..

# కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీ నియమకం.....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమాజీ ఎమ్మెల్యే,జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని పూర్తిస్థాయిలో కమిటీని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నూకల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా బానే రాజేష్, చెవిటి ఆనందం, గార్లపాటి మహిపాల్ రెడ్డి, మట్టి బాలరాజు, ఆరేళ్ల భాస్కర్, నీలా రమేష్, కోశాధికారిగా మేకల ఉపేందర్ రెడ్డి, కార్యదర్శులుగా బొమ్మన రాజయ్య గౌడ్, బడెపోలు శ్రీనివాస్ రెడ్డి, చిక్కుడు కృష్ణ, పి కనకసేనారెడ్డి, దేవుని ఎల్లారెడ్డి, రాగుల యాదిరెడ్డి, జ్యోతి భాస్కర్, దాచేపల్లి రాజయ్య, తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముఖ్య సలహాదారుగా బండ కింది హరిబాబు గౌడ్, కేమిడి అమృత రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, ఎండి గౌస్, ప్రచార కార్యదర్శులుగా రంగు అశోక్ గౌడ్, జంగిలి స్వామి, సహాయక కార్యదర్శులుగా పస్తం పోచయ్య, రాపాక కనకయ్య, కందుకూరి సందీప్, లక్కర్స్ వెంకటేశ్వర్లు, తలారి బాల నరసయ్య, పంది పెల్లి నర్సిరెడ్డి, కమిటీ సభ్యులుగా పిట్టల శ్రీనివాస్, గొడుగు నర్సింహులు, ఇమ్మడి భూపాల్ రెడ్డి, పరదేసత్తయ్య, ఎండి యాకుబ్ పాషా, నర్మెట చంద్రమౌళి గౌడ్, దొంతుల సత్యనారాయణ, మునిగడప ఇంద్రయ్య, మానుపాటి కృష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ గా కొన్నకనకరాజులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, డేరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం మా లక్ష్యం....

## బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య నియామకం...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకులను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల పూర్తి కమిటీ ప్రకటించగా మండల ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్యను రెండోసారి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షునిగా ఆరేళ్ల భాస్కర్



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా బండ నాగరం గ్రామానికి చెందిన ఆరేళ్ల భాస్కర్ ఎన్నికయ్యారు. అనంతరం ఆరేళ్ల భాస్కర్ మాట్లాడుతూ నా ఎన్నిక సహకరించిన జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరిప్రతాప్ రెడ్డికి, బచ్చన్నపేటమండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డికి, కాంగ్రెస్ కార్యకర్తలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, మరియు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తీసుకొచ్చి పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని అన్నారు. మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఆరేళ్ల భాస్కర్ కు జనగామ జిల్లా సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, బండ నాగరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.